క్లుప్తంగా

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



దాతకు విరాళం బాండ్ పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఒక భక్తుడు బుధవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెంకు చెందిన వి.శ్రీనివాస్ ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. దాత కుటుంబానికి ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

అయోధ్య బాలరాముని పూజాక్షితల గ్రామోత్సవం

జంగారెడ్డిగూడెం: అయోధ్య బాలరాముని పూజాక్షితలను జంగారెడ్డిగూడెంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామోత్సవం నిర్వహించారు. మేళతాళాలతో ఊరేగింపుగా స్థానిక గంగానమ్మ వారి ఆలయం వద్ద అర్చన చేయించి, ప్రముఖులు వాటిని తలపై పెట్టుకుని పట్టణ పురవీధులలో మేళ తాళాలతో ఊరేగించారు. జంగారెడ్డిగూడెం, తాడువాయి, లక్కవరం కేంద్రాలుగా భక్తులకు అక్షితలను పంపిణీ చేస్తామని ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్షుడు ధార్మిక సేవా తత్పరులు సీహెచ్ సత్యనారాయణ, టెక్స్‌మో శ్రీరాములు, మారిశెట్టి రాధాకృష్ణ, మాడా రామ్మోహనరావు తెలిపారు.

జన జాతీయ గౌరవ దివస్

కొయ్యలగూడెం/ జంగారెడ్డిగూడెం: ఎన్ఎల్ఎస్ పరిధిలోని కొయ్యలగూడెం మండలం అచ్చియ్యపాలెం గ్రామంలో, జంగారెడ్డిగూడెం రెండవ పొగాకు వేలం కేంద్రంలో గిరిజన స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతి పురస్కరించుకుని బుధవారం జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వర్జీనియా పొగాకు పండించు ఆదివాసీ రైతులకు పొగాకు బోర్డు చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు, ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని ఎన్ఎల్ఎస్ రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య ప్రారంభించారు. మేనేజర్ (విస్తరణ విభాగం) జి.దామోదర్, ఐటీసీ శాస్త్రవేత్త ఉమ మహేష్, కొయ్యలగూడెం వేలం నిర్వహణాధికారిణి ఎం గ్రేసీ మార్గరెట్, బోర్డు ఎస్‌జీవో ప్రశాంత్, జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం-2 నిర్వహణాధికారి జి.సురేంద్రకుమార్, ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి తార్కాణం.. జగన్ పాలన

జంగారెడ్డిగూడెం: అభివృద్ధి, సంక్షేమానికి తార్కాణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నిలుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెం 2వ సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రతి సమస్యను, ప్రతి అవసరాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకళింపు చేసుకుని, ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాల రూపంలో వాటిని తీర్చారన్నారు. నేడు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారంటే సంక్షేమం రూపంలో ప్రజలకు సీఎం వైఎస్ జగన్ అందించిన భరోసాయే కారణమన్నారు. అలాగే పారదర్శకంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీల్లో నూటికి 99శాతం నెరవేర్చారని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్ రావాలని ఆకాంక్షించారు. వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య, స్థానిక కౌన్సిలర్ మేక రమాదేవి, చింతలపూడి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తాతకుంట్ల రవి, సచివాలయ కన్వీనర్ పెసరగంటి త్రిమూర్తులు, షేక్ అక్బర్, పంది రాజా, వార్డు ఇన్‌చార్జ్ చిప్పాడ వెంకన్న, కౌన్సిలర్లు నేకురి కిషోర్, ఎల్.వెంకటేశ్వరరావు, సంకు సురేష్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్‌కాలనీ (కొత్తపేట)కు చెందిన 13 మందికి జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం పట్టాలు అందజేశారు. పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.

జగన్ పాలనలో ప్రతి ఒక్కరికీ న్యాయం

చింతలపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగిందని మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు అన్నారు. రాఘవాపురం-2 సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కోండ్రు వజ్ర కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోండ్రు వజ్రకిషోర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్, సచివాలయ కన్వీనర్ సీహెచ్ కిషోర్‌కుమార్, ఎంపీటీసీ ఉలవలపూడి సువార్త, యండపల్లి సర్పంచ్ యడ్ల మోహన్‌రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం: 2వ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

టెక్కినవారిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్

జంగారెడ్డిగూడెం రూరల్: టెక్కినవారిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిబాబు, ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ విద్య, వైద్య, వ్యవసాయ రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గురజాల ధర్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్నీడి బాబి, గురజాల పార్థసారథి, కేవీ సత్యనారాయణ, గంజి వినోద్, తానిగడ రామకృష్ణ, మణికె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. లక్కవరం గ్రామంలో సచివాలయం - 1 కన్వీనర్ మల్లెల్లి సూర్యనారాయణ ఆధ్వర్యంలో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కొదమ జ్యోతి, పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

బందంచర్లలో...

టి.నరసాపురం: బందంచర్ల గ్రామంలో గత నాలుగున్నరేళ్లలో రూ.14.60 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం నేరుగా చెల్లించిందని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు (సూరిబాబు) వివరించారు. గ్రామంలో బుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అలాగే పార్టీ స్థూపాన్ని ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామంలో పల్లె నిద్ర చేశారు. జెడ్పీటీసీ సూరిబాబు, సహకార సంఘం చైర్మన్ వాసిరెడ్డి మధు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు, సర్పంచ్ గుండె వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పాదిలి సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.



చింతలపూడి: రాఘవాపురం - 2 సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంక్షేమానికి చిరునామా

ద్వారకాతిరుమల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు అన్నారు. ద్వారకాతిరుమలలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసు ముందుగా పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, ఉక్కుర్తి వెంకట్రావు, రుద్ర శివాజీ, తదితరులున్నారు.

ఇంటికే సంక్షేమ లబ్ధి

కామవరపుకోట: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మిడతా రమేష్ బాబు అన్నారు. ఉప్పలపాడులో బుధవారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, బ్రోచర్లు అందజేశారు. రామన్నపాలెం సర్పంచ్ రాయంకుల తులసి, సచివాలయ కన్వీనర్ షేక్ మీరా సాహెబ్, అన్నపనేని రాజశేఖర్, సాయిల స్వాతి, ఉప్పలపాటి శ్రీనివాసరావు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం రూరల్: టెక్కినవారిగూడెంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన హరిబాబు

వింజరంలో...

కుక్కునూరు: మండలంలోని వింజరం సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కుచర్లపాటి నరసింహరాజు, వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ విద్య, వైద్యం, సంక్షేమం, ఆర్థిక వ్యవస్థలో జగనన్న వచ్చాకా రాష్ట్రం అగ్ర భాగంలో నిలిచిందన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సర్పంచ్ జాగిడి బాలరాజు, ఉప సర్పంచ్ సాయిలీ యేసు, వార్డు మెంబర్లు, మండల నాయకులు, కోళ్లపూడి వసంత్, నకిరికంటి నరసింహరావు, మాగంటి సినాయ, సూర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలి

లింగపాలెం: రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ అన్నారు. ధర్మాజీగూడెం సచివాలయం – 2లో బుధవారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం సర్పంచ్ కొత్తూరి మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్షేమ లబ్ధి వివరాలు తెలిపే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టా సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నేత ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతారావు, పార్టీ నాయకులు మేకల రాజు, రావి కొండయ్య, నూతులపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అచ్చియ్యపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్..

బుట్టాయగూడెం: మండలంలోని అచ్చియ్యపాలెంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. అలాగే పార్టీ జెండాను ఎరుగ వేసి జగన్ నివాదాలు చేశారు. కార్యక్రమంలో అచ్చియ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్ రావు, నాయకులు సయ్యద్ బాజీ, ఆరేటి సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు బాజీ, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి మండలంలో

జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు కావాలో వివరించారు. అలాగే గడచిన నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను కూడా వివరించారు. రాచన్నగూడెం సచివాలయం వద్ద సుమారు రూ.15 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, సర్పంచ్ సున్నం వరలక్ష్మి, నాయకులు చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, మండల బూత్ కన్వీనర్ బొంత రవితేజ, వీరంకి వెంకటేశ్వరరావు, యు.మహాలక్ష్మి, ఎం. నాగమణి, గోపయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెం: అచ్చియ్యపాలెంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన దృశ్యం



టి.నరసాపురం: బందంచర్లలో వైఎస్సార్ సీపీ స్థూపాన్ని, జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ మండల కన్వీనర్ వాసు



లింగపాలెం: ధర్మాజీగూడెం సచివాలయం-2 పరిధిలో పార్టీ జెండాను ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నేతలు



కుక్కునూరు: వింజరంలో పార్టీ జెండా ఎగరేసి నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కామవరపుకోట: ఉప్పలపాడులో సంక్షేమ పథకాల బ్రోచర్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

రైతుల పక్షపాతి వైఎస్ జగన్

టి.నరసాపురం: రైతులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు (సూరిబాబు) అన్నారు. మండలంలోని కె.జగ్గవరం సహకార సంఘం వద్ద వైఎస్సార్ సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు సహకార సంఘ చైర్మన్ వాసిరెడ్డి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులు పండించిన పంటను దళారులపాలు కాకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొని రైతులను ఆదుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తడికలపూడి శివమాధవి, సంఘ పర్సన్ వంటిపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు వంటిపల్లి సుబ్రహ్మణ్యం, వెలిది గంగాధర రావు, వెలిది రాంబాబు, వంటిపల్లి సుబ్రహ్మణ్యం, ఏవో ముత్యాలరావు, సీఈవో వీరవెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సామంతపూడి

మద్ది అంజన్నకు లక్ష గులాబీలతో అర్చన



ఆంజనేయస్వామికి గులాబీలతో నిర్వహిస్తున్న అర్చన

జంగారెడ్డిగూడెం రూరల్: కార్తీక మాస మహోత్సవాలలో భాగంగా గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామికి బుధవారం లక్ష గులాబీలతో అర్చన చేశారు. అలాగే ఉపాలయంలో వేంచేసిఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి క్షేత్రంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కల్యాణం నేత్ర పర్వంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీవారి కల్యాణాన్ని తిలకించి తరించారు. గురువారం మహా పూర్ణాహుతి దీక్ష విరమణ, సప్తాహ మహోత్సవ పరిసమాప్తి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ ఈఓ కొండలరావు తెలిపారు.

సీఎస్‌టీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థినుల విజయభేరి



వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినులు

జంగారెడ్డిగూడెం: స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్రీడల్లో విజయభేరి మోగించారు. బుధవారం జరిగిన యూనివర్సిటీ లెవెల్ వాలీబాల్ పోటీలలో కళాశాల తరుపున పాల్గొన్న మహిళా విభాగ వాలీబాల్ జట్టు మొదటి స్థానం దక్కించుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాద్ తెలిపారు. అలాగే ఈ జట్టు నుంచి విద్యార్థినులు కె.జయశ్రీ, బి.ఢిల్లీశ్వరి, వి.ప్రవల్లిక సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థినులను, పీడీ ఎస్.వినయ్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే బాలరాజు పర్యటన

బుట్టాయగూడెం: పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు గురువారం జీలుగుమిల్లి మండలం స్వర్ణవారిగూడెంలో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్ తెలిపారు. అనంతరం స్వర్ణవారిగూడెం సచివాలయ పరిధిలో గల గంగన్నగూడెం, దిబ్బగూడెం గ్రామాల్లో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు బుట్టాయగూడెంలో...

బుట్టాయగూడెంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లు అందరూ పాల్గొనాలని ఆమె కోరారు.

ఉచిత పశువైద్య శిబిరం

చింతలపూడి: పశువులకు ఎప్పటికప్పుడు వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి వైద్య సేవలు అందిస్తే వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవచ్చునని సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు అన్నారు. మండలంలోని చింతంపల్లి గ్రామంలో సేవా సంస్థ ఆధ్వర్యంలో గోద్రేజ్ ఆగ్రోవెట్ సహకారంతో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మొబైల్ పశు వైద్యశాలలను ఏర్పాటు చేసి రైతులకు ఎంతో మేలు చేకూర్చినట్లు తెలిపారు. గ్రామంలోని 487 పశువులకు పశువైద్యాధికారి డా.నాగేశ్వరరావు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో సేవా సంస్థ కార్యదర్శి రాజారావు, గోద్రేజ్ ఆగ్రోవెట్ హెచ్‌ఆర్ వి.నాగప్రవీణ్ పాల్గొన్నారు.